# వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

*(1994 లో సంస్థాపించబడిన లాభాపేక్షలేని తెలుగు సాహిత్య మరియు ధార్మిక సంస్థ)*

www.vangurifoundation.blogspot.com

---

## 23వ ఉగాది ఉత్తమ రచనల పోటీ

ఉత్తర అమెరికా & ఇతర విదేశాల తెలుగు రచయితలకు ఆహ్వానం

(రచనలు మాకు అందవలసిన ఆఖరి తేదీ: మార్చ్ 05, 2018)

గత 23 సంవత్సరాల సంప్రదాయాన్ని పాటిస్తూ, రాబోయే "శ్రీ విళంబ" నామ సంవత్సర ఉగాది (మార్చ్ 18, 2018) సందర్భంగా వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వారు *23వ ఉగాది ఉత్తమ రచనల పోటీ* నిర్వహిస్తున్నారు. భారత దేశం మినహా విదేశాలలో నివసిస్తున్న తెలుగు రచయితలందరినీ ఈ పోటీలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చెయ్యమని కోరుతున్నాం. స్నేహపూర్వకమైన ఈ "పోటీ కాని పోటీలో" రెండు విభాగాలు ఉన్నాయి.

### ప్రధాన విభాగం - *23వ సారి నిర్వహణ*

భారత దేశంలో తప్ప ఇతర దేశాలలో ఉన్న తెలుగు రచయితల నుండి నూతన, అముద్రిత రచనలని ఈ పోటీకి ఆహ్వానిస్తున్నాం.

ఉత్తమ కథానిక: (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: $116

ఉత్తమ కవిత: (రెండు సమాన బహుమతులు) ఒక్కొక్కటీ: $116

### "మొట్ట మొదటి రచనా విభాగం" -*10వ సారి నిర్వహణ*

కథ, కవితలూ వ్రాద్దామని కుతూహలం ఉన్నా, చిన్న ప్రయత్నాలు చేసినా, ఏదో ఒక కారణం చేత తమ రచనలను ఎక్కడా ప్రచురించని సరి కొత్త రచయితలని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో 10వ సారి ఈ ప్రత్యేకమైన పోటీలు నిర్వహిస్తున్నాం. తరాల తారతమ్యం లేకుండా, భారత దేశం మినహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔత్సాహిక రచయితలను ఈ "పోటీ" లో పాల్గొనమని ఆహ్వానిస్తున్నాం.

"నా మొట్ట మొదటి కథ": (ఉత్తమ కథ): $116

"నా మొట్టమొదటి కవిత": (ఉత్తమ కవిత): $116

### అన్ని పోటీలకీ ముఖ్య గమనికలు

- ఒకే రచయిత ఒక్కొక్క ప్రక్రియకూ ఒక ఎంట్రీ మాత్రమే పంపించవచ్చును. వ్రాత ప్రతిలో కథలు పదిహేను పేజీల లోపు, కవితలు ఐదు పేజీలు లోపుగా ఉండాలి.
- తమకు నచ్చిన ఇతివృత్తం రచయితలు ఎన్నుకోవచ్చును.
- రచయితల అముద్రిత స్వీయ రచనలు మాత్రమే పరిశీలనకు స్వీకరించబడతాయి. స్వంత బ్లాగులు, స్వంత వెబ్ సైట్స్ మొదలైన వాటిల్లో ప్రచురించుకున్న రచనలు పరిగణింపబడవు. ఈ మేరకు హామీ పత్రం రచనతో బాటు విధిగా జత పరచాలి. "మొట్టమొదటి కథ" మరియు "మొట్టమొదటి కవిత" పోటీలో పాల్గొనే వారు తమ రచనలు మొట్ట మొదటి రచనలని హామీ పత్రంలో పేర్కొనాలి.
- బహుమతి పొందిన రచనలూ, ప్రచురణార్హమైన ఇతర రచనలు కౌముది.నెట్ లోనూ, ఇతర పత్రికలలోనూ ఆయా సంపాదకుల వీలుని బట్టి, కేవలం వారి నిర్ణయానుగుణంగా మాత్రమే ప్రచురించబడతాయి.
- విజేతల వివరాలు ఉగాది పండుగ నాడు (మార్చ్ 18, 2018) కాని, అంతకు ముందు కానీ ప్రకటించబడతాయి. కాపీ రైట్స్ తమవే అయినా, ఆ లోపుగా తమ ఎంట్రీలను రచయితల ఇంకెక్కడా ప్రచురించ కూడదు.
- ఈ ఏడు ఆస్ట్రేలియా లో జరగబోయే 6వ ప్రపంచ తెలుగు సాహితీ సదస్సులో సభా ముఖంగా విజేతల బహుమతులు అందజేయబడతాయి. అందు వలన ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, దక్షిణ ఆసియా (సింగపూర్, మలేషియా, హాంగ్ కాంగ్, ఇండొనీషియా, బాలి, మయన్మార్, ఫిలిప్పీన్స్ ) మొదలైన దేశాల తెలుగు రచయితలకి ఇది ప్రత్యేక అవకాశం.
- విజేతల ఎంపికలో న్యాయ నిర్ణేతలదీ, ఇతర విషయాలలో నిర్వాహకులదే తుది నిర్ణయం.

Last Date to receive entries is: ***March 05, 2018***

Please send entries by e-mail attachments only (PDF, JPEG or Unicode fonts)

sairacha@gmail.com & vangurifoundation@gmail.com


భవదీయులు,

వంగూరి చిట్టెన్ రాజు, (అధ్యక్షులు) & శాయి రాచకొండ (సంపాదకులు)

వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా

హ్యూస్టన్ & హైదరాబాద్

Phone: 832 594 9054

E-mail: vangurifoundation@gmail.com